పత్రికా ప్రకటన - 1

# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

తేదిః 21.07.2014

పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకుని తెలంగాణ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయిన సాహితీవేత్త దాశరథి కృష్ణమాచార్య అని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. ఈ నెల 22న దాశరథి 89వ జయంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల కన్నీళ్లను, కష్టాలను అగ్నిధార పేరుతో పద్యాల రూపంలో రాసి, వినిపించి ప్రజల్లో చైతన్యం కలిగించిన గొప్ప మనిషి దాశరథి అని కేసిఆర్ అన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని సగర్వంగా ప్రకటించి తెలంగాణ సమాజంలో ఆత్మవిశ్వాసం నింపిన మహనీయుడని కొనియాడారు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో పాండిత్యం కలిగిన దాశరథి కథలు, నాటికలు, సినిమా పాటలు కూడా రాయడమే కాకుండా, రేడియో ప్రయోక్తగా కూడా విభిన్న రూపాల్లో తన సాహితీ సేవలను అందించారని కొనియాడారు. దాశరథి లాంటి వారి కృషి ఫలితంగానే తెలంగాణ సమాజం నిత్య చైతన్య స్రవంతిలో ప్రయాణం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి మహనీయులను కేవలం స్మరించుకోవడమే కాకుండా, తరతరాల పాటు వారినుంచి స్ఫూర్తి పొందే కార్యక్రమాలు రూపొందించుకుంటామని ప్రకటించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం.